కుమార్. ఆ సలహా అందరికీ నచ్చింది. అప్పుడే బయల్దేరి ప్రిన్సిపాల్ యింటికెళ్ళి రేపటి ప్రోగ్రాం సంగతి చర్చించడానికి నిశ్చయించుకుని అందరూ లేచారు. అక్కడ నుంచి రెండో ఆట సినిమాకి వెళ్ళడానికి, ఆ ఒక్కరాత్రి తన కోసం త్యాగం చెయ్యమని కుమార్ బతిమాలేడు. కాదనలేక అందరూ కలిసి అతని కార్లోనే బయలుదేరారు.

వేణూ, పద్మ ఘూల వెనకాల నిలబడి ప్రిన్సిపాల్ అందరాక్కి నమస్కరించేడు కుమార్. "హల్లో డాక్టర్ కుమార్! యింకా ఎవరో అనుకున్నాను. చూశావా. మావాళ్ళు దేవాంతకులు. వూళ్ళో అడుగెట్టగానే పట్టుకున్నారు రేపొద్దున్న జాయినవడానికి ఆఫీసుకొచ్చాక పరిచయం చేద్దామని వీళ్ళని రమ్మన్నాను, అని ప్రిన్సిపాల్ కరస్పర్శ చేస్తూంటే ఓళ్ళు ముగ్గురూ నిర్ఘాంతపోయి ఒకళ్ళ మొహాలు ఒకళ్ళు చూసుకున్నారు

"వాళ్ళు నన్ను వెతగక్కర్లే కుండానే వాళ్ళచేతుల్లో యిరుక్కున్నాను" అన్నాడు కుమార్.

"ఓ గాడ్! చంద్రశేఖర్రావుగారింట్లో దిగేవన్న మాట. అవును మరచిపోయాను. మీ నాన్నగారు అయనా ప్రాణస్నేహితులు. మీ నాన్నగారు బతికున్నప్పుడు వారానికోసారి లక్ష్మీపురం నుంచి ఇక్కడికొచ్చి చంద్రశేఖర్రావుగారితోనూ, నాతోనూ ఒక్క రోజయినా క్లబ్‌లో గడపకపోతే అయనకి తోచేదికాదు" అన్నాడాయన పూర్వ పరిచయాల్ని గుర్తుచేస్తూ.

"మీ సలహా ననుసరించే యీ వుద్యోగాన్ని అంగీకరించాను. చంద్రశేఖరరావుగారి ఆశీర్వచనం కూడా తీసుకుందామని వెడితే ఆయనలేరు. అయినా నిర్మొహమాటంగా ఆ యింట్లోనే దిగాను."

"మొహమాటమెందుకూ! ఎలాగా ఆ యింట్లో వుండవల్సినవాడివే. అదే మీ నాన్నగారి ఆశయంకూడా" అంటూ భావయుక్తంగా పద్మకేసి చూసి నవ్వాడు.


తర్వాత మాటల సందర్భంలో ఆ ళ్ళనుంచి విదేశాల్లో చదువుకుని ఈ మధ్యనే అతను తిరిగి వచ్చినట్టూ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్‌గా వున్నప్పుడు ఆంధ్ర మెడికల్ కాలేజీలో అతను పాత విద్యార్థి అని తెలిసింది.

అందరూ శలవు తీసుకుని లేస్తుండగా డాక్టర్ కుమార్ వీపుమీద ప్రేమతో చరుస్తూ "తంతే బూర్లె గంపలో పడ్డట్టు నీకిక్కడ తోచదేమోనని భయపడకుండా మంచి జట్టులో పడ్డావు" అంటూ అభినందించాడు ప్రిన్సిపాల్.

'బూర్లె గంపా గార్లెగంపో కాని వీళ్ళు ముగ్గురూ కలిసి రేపు నా తద్దీనాని ఏర్పాట్లు చేస్తున్నారు" అన్నాడు కుమార్ ఛలోక్తిగా.

(సశేషం)





# ఎర్ర చీర

విశాలాక్షి గుండెలు గుబగుబలాడాయి!! పంజాబ్ మెయిల్నెప్పుడూ చూడకపోయినా, ఆ శబ్దాన్ని వినకపోయినా, ఆ సమయంలో ఆమె గుండెల చప్పుడలాగే వుందని ఎవరైనా భావిస్తారు! ఆమే అలాగే అనుకుంది.

అలా... వశంతప్పి కొట్టుకున్న గుండెలతో తన రూమ్‌లోకి వచ్చి తలుపు ఛళ్ళునవేసి, చేతిలో సగం నలిగిన కాగితాన్ని టేబిలుమీదికి విసిరి, గుండెలమీద చేతులు పెట్టుకుని రెండు నిమిషాలలాగే వుండిపోయింది విశాలాక్షి.

కాస్త భయం, గాభరా తగ్గాక

